# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 227 | వరంగల్ | బుధవారం, 03 జూన్ 2026 | పేజీలు : 02



**WANTED** **విలేకరులు కావలెను**

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# పేదల సొంతింటి కళ నెరవేర్చటమే
# ప్రభుత్వ లక్ష్యం..

- **గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
- **ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య**

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హనుమకొండలోని కాలేజీ కళాక్షేత్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లు, 2BHK ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పట్టాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోనియాగాంధీ చిత్ర పటానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాలాభిషేకం చేశారు.అనంతరం న్యూ శాయంపేటలో 32 కోట్ల 24 లక్షలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలేజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.గతంలో ఇల్లు కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూసిన కుటుంబాలకు నేడు గౌరవప్రదమైన జీవనం అందించేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదని, ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుపై భరోసా కల్పించే సాధనమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వాగతించాల్సిన సమయంలో విమర్శలకే పరిమితమవుతున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారం కంటే రాజకీయ లబ్ధిపైనే వారి దృష్టి ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాటలతో కాదు, చేతలతో పాలన అందిస్తూ పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తోందని స్పష్టం చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- **ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
- **ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి**
- **టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాకు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి గౌడ్, నాయకులు వీరమనేని యాకాంతరావు, ఎండి, మదా ర్, పెనుగొండ రమేష్, పులి గణేష్ గౌడ్, గడ్డం యాక సోమయ్య, చిలువేరి కృష్ణమూర్తి, జలగం కుమార్, గాదపాక భాస్కర్, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





## ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ

**అధ్యక్షుడు దుంపల సంపత్**

**ప్రధాన కార్యదర్శి కమ్మగాని వెంకన్న గౌడ్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని అత్యంత విలువ కలిగిన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయి.. రేపటి తరాల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని, ప్రకృతి ప్రసాదంగా మనకు ఇచ్చిన వారసత్వ సంపద ను కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. పాలకుర్తి అధ్యక్షులు దుంపల.సంపత్ ముదిరాజ్, అధ్యక్షుడు పెనుగొండ సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కమ్మగాని వెంకన్న గౌడ్, కార్యదర్శి పోలాస్ రమేష్, కోశాధికారి జీడి సమ్మయ్య, 11 మందిని కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సందర్భంగా అధ్యక్షుడు దుబ్బల సంపత్ మాట్లాడుతూ కుంటలు, చెరువులు, భూ భాకాసురుల మూలంగా వాటి స్వభావాన్ని కోల్పోయాయన్నారు.. అధికారుల చేతులు తడిపి రాజకీయ దురంధరులు రికార్డులు మార్చివేశారని, కుంట కట్టలను తొలగించి, వ్యవసాయం, ఇంటి నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. రిజర్వాయర్, కాలువల నిర్మాణం లో భూములు కోల్పోయి నష్ట పరిహారం రాని వారికి న్యాయం కోసం ముందుటమని అన్నారు. అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించి, ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటి భూములలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు.





# కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ

- **తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
- **బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండల మాజీ అధ్యక్షులు పసునూరి నవీన్ జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల చిరకాల స్వప్నం సాకారమైన చారిత్రాత్మక దినమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు.తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడి త్యాగఫలమే నేటి తెలంగాణ రాష్ట్రం అని గుర్తు చేశారు.కార్యక్రమంలో Fscs చైర్మెన్ పాలకుర్తి బొబ్బల అశోక్ రెడ్డి,పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న,ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్,బీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ సభ్యులు వీరమనేని సోమేశ్వరరావు,కారుపోతుల వేణు,జోగు గోపి,మాచర్ల ఎల్లయ్య, వార్డు సభ్యులు సలేంద్ర రమ సోమన్న, మామిండ్ల కవిత శోభన్, దాసరి అనూష మధు, జలగం మమత నరేష్, నాయకులుకమ్మగాని వెంకటేశ్వర్లు,జిట్టబోయిన కొమురవెల్లి, కృష్ణమూర్తి, కాటబత్తిని రమేష్ సర్వర్ ఖాన్,కడుదుల కరుణాకర్ రెడ్డి, నక్క సంజీవ,ఎల్లయ్య, శ్రీను,రేపాల అశోక్, రాజ్ మహమ్మద్,md ఇమామ్, ఎడవెల్లి కృష్ణ, కోల నారాయణ, సారయ్య,జీడి మహోహర్, మల్లేష్, తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో ఇండ్లపై ఈఈ విచారణ

**గూడూరు, పాలకుర్తి వాణి :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఏపూర్ లో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నాయి. పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడంతో లబ్ధిదారులు ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ స్నేహ శబరిష్‌ను గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్, రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్&బి) కార్య నిర్వాహక ఇంజనీర్ (ఈఈ) రాజు పాండ్యను విచారణ చేపట్టి, అర్హులైన లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు సకాలంలో విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆర్&బి ఈఈ రాజు పాండ్య, డీఈఈ శ్రీకాంత్‌తో కలిసి ఏపూర్ గ్రామంలో పర్యటించి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణంలో చోటుచేసుకున్న అవకతవకలపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు, పెండింగ్ బిల్లుల అంశాలపై వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులు బానోత్ రామన్న నాయక్, భానోత్ చందా, భూక్యా బిక్కు, ధారావత్ బక్ష, భానోత్ శంకర్, వాంకుడోత్ వద్య, ధారావత్ లచ్చు, మాన్‌సింగ్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**పాలకుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు మామ అల్లమనేని బుచ్చిరామరావు ఇటీవల మృతి చెందగా, ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.**





# బీద, పేద ప్రజల కోసమే సీఎం సహాయనిధి

**ఎమ్మెల్యే యశస్వనిరెడ్డి**

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 99 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల 17 వేల 600 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మరియు



మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. వైద్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని, సీఎం సహాయనిధి ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. లబ్ధిదారులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య సమస్యల నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మరియు తొర్రురు బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలంలోని ముత్తారం గ్రామంలో మహిళా శక్తి రైతు సేవ కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడం, రైతులకు నాణ్యమైన సేవలు అందించడం లక్ష్యంగా మహిళా శక్తి రైతు సేవ కేంద్రాలు పనిచేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సలహాలు ఒకేచోట అందుబాటులో ఉండేలా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.





# పనులలో నాణ్యత పాటించాలి

**ముత్తారం గ్రామంలో బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడే విధంగా బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మారం రవి కుమార్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ గొంతు ఎత్తి మాట్లాడడం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అని. దాదాపు 1400 మంది బలిదానం చెందారు అని వారందరి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచినీళ్ళ ఉపేందర్ రెడ్డి,జిల్లా నాయకులు,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవురాజు, మండల ఉపాధ్యక్షుడు పబ్బా సంతోష్,మండల కార్యదర్శి బోనగిరి శ్రీనివాస్, బీజేవైఎంమండల అధ్యక్షులు గొనె అమరేందర్, సీనియర్ నాయకులు దేవసాని కృపాకర్, మచ్చ సునీల్, వేమునూరి శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341